వాడిని పరోక్షనింద చేయబడిన వాడు క్షమించనంత వరకు, అల్లాహ్(త) క్షమించడు.

٤٨٧٦ - [ ٦٥ ] ( لم تتم دراسته ) (١٣٦٦/٣)

وَفِيْ رِوَايَةِ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: "صَاحِبُ الزنَا يَتُوْبُ وَصَاحِبُ الْغِيْبَةِ لَيْسَ لَهُ تَوْبَةٌ". رَوَى الْبَيْهَقِيُّ الْأَحَادِيْثُ الثَّلَاثَةَ فِيْ "شُعَبِ الْإِيْمَانِ".

4876. (65) [3/1366-అపరిశోధితం]

అనస్ (ర) ఉల్లేఖనం: ప్రవక్త (స) ప్రవచనం, "వ్యభిచారం చేసినవాడి కొరకు తౌబహ్ పశ్చాత్తాపం ఉంది. కాని పరోక్ష నింద చేసే వారి కొరకు తౌబహ్ పశ్చాత్తాపం లేదు." (బైహఖీ / షు'అబిల్ ఈమాన్)

٤٨٧٧ - [ ٦٦ ] ( لم تتم دراسته ) (١٣٦٦/٣)

وَعَنْ أَنَسٍ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "إِنَّ مِنْ كَفَّارَةِ الْغِيْبَةِ أَنْ تَسْتَغْفِرلِمَنِ اغْتَبْتَهُ تَقُوْلُ: اَللّٰهُمَّ اغْفِرْلَنَا وَلَهُ". رَوَاهُ الْبَيْهَقِيُّ فِيْ " الدَّعْوَاتِ الْكَبِيْرِ" وَقَالَ : فِيْ هٰذَا الْإِسْنَادِ ضُعْفٌ.

4877. (66) [3/1366-అపరిశోధితం]

అనస్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "నీవు పరోక్ష నింద చేసినవాడి క్షమాపణ కొరకు దు'ఆ చేయటమే దాని పరిహారం."

ఇలా పలకాలి, "అల్లాహుమ్మగ్ఫిర్‌లనా వలహు" అంటే ఓ అల్లాహ్! మమ్మల్ని మరియు అతన్ని క్షమించు. (బైహఖీ-దఅవాతుల్ కబీర్/ఆధారాలు బలహీనం)

అంటే ఒకవేళ ఎవరి గురించైనా పరోక్షంగా నిందిస్తే, అతని వద్దకు వెళ్ళి క్షమాపణ కోరాలి. ఒకవేళ మరణించి ఉంటే అతని క్షమాపణ కోసం దు'ఆ చేస్తూ ఉండాలి.

=====

## ١١ - بَابُ الْوَعْدِ

## 11. వాగ్దానం

ఒకవేళ ఎవరైనా మరొకరికి మాట ఇస్తే దాన్ని వాగ్దానం అంటారు. వాగ్దానాన్ని పూర్తిచేయాలి. ఇది తప్పనిసరి. వాగ్దానం నెరవేర్చనివారు మహా నేరస్తులు. అన్నిటికంటే ముందు అల్లాహ్(త) మన నుండి వాగ్దానం తీసుకున్నాడు. దాన్ని పూర్తి చేసినవారు విశ్వాసులు. తమ వాగ్దానాన్ని నెర వేర్చని వారు అవిధేయులు. అల్లాహ్ (త) ఖుర్ఆన్‌లో ఇలా ఆదేశించాడు:

صَوْمِكُمَا وَاقْضِيَا يَوْمًا آخَرَ". قَالَا لِمَ يَا رَسُوْلَ اللهِ؟ قَالَ: "اَغْتَبْتُمْ فُلَانًا".

4873. (62) [3/1366-అపరిశోధితం]

ఇబ్నె 'అబ్బాస్ (ర) కథనం: ఇద్దరు వ్యక్తులు "జుహ్ర్ లేక 'అస్ర్ నమా'జు చదివారు. వారిద్దరూ ఉపవాసంతో ఉన్నారు. ప్రవక్త (స) నమా'జు ముగించి వారిద్దరితో, "మీరు మళ్ళీ వు'దూ చేయండి, నమా'జులు కూడా మళ్ళీ చదవండి, ఉపవాసం పూర్తిచేయండి, కాని ఆ తరువాత దాన్ని తిరిగి పాటించండి," అని అన్నారు. దానికి ఆఇద్దరూ,'ఎందుకు ఓప్రవక్తా!' అని విన్నవించు కున్నారు. దానికి ప్రవక్త (స), 'మీరిద్దరు వు'దూ చేసిన తర్వాత ఫలానా వాడిని పరోక్షంగా నిందించారు. పరోక్ష నిందవల్ల వు'దూ భంగమవు తుంది. వు'దూ భంగ మయితే నమా'జు కూడా భంగ మయింది, ఉపవాసం కూడా చెడింది. అందు వల్ల అన్నిటినీ మళ్ళీ నెరవే ర్చండి,' అని అన్నారు. (బైహఖీ / షు'అబుల్ ఈమాన్)

٤٨٧٤ - [ ٦٣ ] ( لم تتم دراسته ) (١٣٦٦/٣)

وَعَنْ أَبِيْ سَعِيْدٍ وَجَابِرٍ قَالَا: قَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "اَلْغِيْبَةُ أَشَدُّ مِنَ الزِّنَا". قَالُوْا: يَا رَسُوْلَ اللهِ وَكَيْفَ الْغِيْبَةُ أَشَدُّ مِنَ الزِّنَا؟ قَالَ: "إِنَّ الرَّجُلَ لَيَزْنِيْ فَيَتُوْبُ فَيَتُوْبُ اللهُ عَلَيْهِ"

4874. (63) [3/1366-అపరిశోధితం]

అబూ స'యీద్ (ర), జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, "పరోక్షనింద, చాడీలు, వ్యభిచారం కంటే పెద్ద నేరం." దానికి ప్రజలు 'అదెలా' అని విన్నవించు కున్నారు. అప్పుడు ప్రవక్త (స) "మనిషి వ్యభిచారం చేస్తాడు, తరువాత దైవానికి భయపడి పశ్చాత్తాపం చెందుతాడు, ఫలితంగా అల్లాహ్ (త) క్షమించివేస్తాడు. కాని పరోక్షనింద చేసేవాడు పశ్చాత్తాపం చెందడు, కనీసం అతనికి పశ్చాత్తాపం చెందే భాగ్యం కూడా కలగదు, అతడ్ని క్షమించడానికి. ఎందుకంటే అతడు దాన్ని ఏమాత్రం పాపంగా భావించడు."

٤٨٧٥ - [ ٦٤ ] ( لم تتم دراسته ) (١٣٦٦/٣)

وَفِيْ رِوَايَةٍ: "فَيَتُوْبُ فَيَغْفِرُ اللهُ لَهُ. وَإِنَّ صَاحِبُ الْغِيْبَةِ لَا يُغْفَرُ لَهُ حَتّٰى يَغْفِرَهَا لَهُ صَاحِبُهُ".

4875. (64) [3/1366-అపరిశోధితం]

మరో ఉల్లేఖనంలో ఇలా ఉంది: "మనిషి వ్యభిచారం చేస్తాడు, తరువాత పశ్చాత్తాపం చెందుతాడు. అల్లాహ్ (త) అతన్ని క్షమించివేస్తాడు. కాని పరోక్షనింద చేసే

"వాగ్దానాన్ని నెరవేర్చండి. ఎందుకంటే దాన్ని గురించి విచారించటం జరుగుతుంది." (అల్ ఇస్రాఅ', **17:34**)

ప్రవక్త (స) ప్రవచనం, 'ఎవరిలో మూడు గుణాలు ఉంటే వారు కపటా చారులు. 1. మాట్లాడితే అబద్ధం పలకడం, 2. వాగ్దానం చేసి వాగ్దాన భంగం చేయడం, 3. అమానతు ఉంచబడితే అందులో ద్రోహం చేయడం.'

అల్లాహ్ (త) వాగ్దానం నెరవేర్చేవారిని ప్రశంసించాడు. ఇస్మా'యీల్ (అ) అనే ఒక గొప్ప ప్రవక్త. ఆయన వాగ్దానానికి కట్టుబడి ఉండేవారు. వాగ్దానం చేస్తే దాన్ని పూర్తి చేసేవారు. అదేవిధంగా మన ప్రవక్త (స) కూడా వాగ్దానానికి కట్టుబడి ఉండేవారు. 'అబ్దుల్లాహ్ బిన్ అబీ 'హస్మా కథనం: దైవదౌత్యానికి ముందు నేను ప్రవక్త (స) నుండి ఒక వస్తువు కొన్నాను. అందులో నేను కొంత అతనికి బాకీ పడ్డాను. అప్పుడు నేను ఫలానా చోట ఉండండి నేను తెచ్చి ఇస్తాను అని అన్నాను. నేను వెళ్ళి మరచిపోయాను. మూడు రోజుల తర్వాత నాకు గుర్తుకు వచ్చింది. అక్కడకు వెళ్ళి చూస్తే ప్రవక్త (స) ఉన్నారు. నన్ను చూసి, 'మూడు రోజుల నుండి ఇక్కడే నీ కోసం ఎదురు చూస్తున్నాను' అని అన్నారు. (అబూ దావూద్)

వాగ్దానం విషయంలో శత్రువులు కూడా పొగిడేవారు. రూమ్ చక్రవర్తి ఖైసర్ తన సభలో ప్రవక్త (స) గురించి అప్పటికి ఇంకా ముస్లిమ్ కాని అబూ 'సుఫియాన్‌ను అడిగారు. అందులో ప్రవక్త (స) వాగ్దాన భంగం చేసేవారా అని కూడా అడిగారు. దానికి అబూ 'సుఫియాన్ లేదు, 'అతను(స) ఏనాడూ వాగ్దాన భంగం చేసేవారు కారు,' అని సమా నం ఇచ్చారు. దానికి రూమ్ చక్రవర్తి 'దైవప్రవక్తలు వాగ్దానభంగం చేయరు,' అని అన్నారు. (బు'ఖారీ)

వాగ్దానాన్ని నెరవేర్చడం విశ్వాసంలోని ఒక గుణం. వాగ్దానం చేసి నెరవేర్చనివారు మహా నేరస్థులు, భ్రష్టులు.

## మొదటి విభాగం اَلْفَصْلُ الْأَوَّلُ

٤٨٧٨ - [ ١ ] ( متفق عليه ) (١٣٦٧/٣)

عَنْ جَابِرٍ قَالَ: لَمَّا مَاتَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم وَجَاءَ أَبُوْ بَكْرٍ مَالٌ مِنْ قِبَلِ الْعَلَاءِ بْنِ الْحَضْرَمِيِّ. فَقَالَ أَبُوْ بَكْرٍ: مَنْ كَانَ لَهُ عِنْدَ النَّبِيِّ صلى الله عليه وسلم دَيْنٌ أَوْ كَانَتْ لَهُ قِبَلَهُ عِدَةٌ فَلْيَأْتِنَا. قَالَ جَابِرٌ: فَقُلْتُ: وَعَدَنِي رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم أَنْ يُعْطِيَنِيْ هٰكَذَا وَهٰكَذَا وَهٰكَذَا. فَبَسَطَ يَدَيْهِ ثَلَاثَ مَرَّاتٍ. قَالَ جَابِرٌ: فَحَثَا لِيْ حَثْيَةً فَعَدَدْتُهَا فَإِذَا هِيَ خَمْسُمِائَةٍ وَقَالَ: خُذْ مِثْلَيْهَا. مُتَّفَقٌ عَلَيْهِ.

4878. (1) [3/1367-ఏకీభవితం]

జాబిర్ (ర) కథనం: ప్రవక్త (స) మరణించిన అనంతరం గవర్నరు, 'అలా' బిన్ హ'దరమీ వద్ద నుండి అబూ బకర్ (ర) వద్దకు టాక్స్ ధనం వచ్చింది. అప్పుడు అబూ బకర్ (ర), 'ప్రవక్త (స) ఎవరికైనా బాకీ ఉన్నా లేదా ప్రవక్త (స) ఇస్తానని వాగ్దానం చేసి ఉన్నా నా దగ్గరకు వస్తే ఆ బాకీని, తీరుస్తానని చేసిన వాగ్దానాన్ని కూడా పూర్తిచేస్తానని' ప్రకటించారు.జాబిర్ (ర) కథనం, "నేను అబూ బకర్ (ర)దగ్గరికి వెళ్ళి, 'ప్రవక్త (స) ధనం వస్తే నీకు ఇంత ఇస్తానని తన చేతులతో సైగ చేసి వాగ్దానం చేసారు.'అని అన్నాను. అబూ బకర్ (ర) రెండు చేతులు నిండా నాకు ఇచ్చారు. నేను లెక్కపెట్టి చూస్తే 500 ఉన్నాయి. అబూ బకర్ నాతో, 'ఇప్పుడు నా నుండి రెండు వంతులు తీసుకో,' అని పలికి మొత్తం మూడుసార్లు అంటే 1500 దిర్హమ్ లు ఇచ్చారు. (బు'ఖారీ, ముస్లిమ్)

అంటే ఎవరైనా అప్పు తీసుకొని మరణిస్తే, అతని వారసులు ఆ అప్పును తీర్చాలి.

## రెండవ విభాగం اَلْفَصْلُ الثَّانِيْ

٤٨٧٩ - [ ٢ ] ( لم تتم دراسته ) (١٣٦٧/٣)

عَنْ أَبِيْ جُحَيْفَةَ قَالَ: رَأَيْتُ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم أَبْيَضَ قَدْ شَابَ وَكَانَ الْحَسَنُ بْنُ عَلِيٍّ يُشْبِهُهُ وَأَمَرَ لَنَا بِثَلَاثَةَ عَشَرَ قُلُوْصًا فَذَهَبْنَا نَقْبِضُهَا فَأَتَانَا مَوْتُهُ فَلَمْ يُعْطُوْنَا شَيْئًا. فَلَمَّا قَامَ أَبُوْ بَكْرٍ قَالَ: مَنْ كَانَتْ لَهُ عِنْدَ رَسُوْلِ اللهِ صلى الله عليه وسلم عِدَةٌ فَلْيَجِئْ فَقُمْتُ إِلَيْهِ فَأَخْبَرْتُهُ فَأَمَرَ لَنَا بِهَا. رَوَاهُ التِّرْمِذِيُّ.

4879. (2) [3/1367-అపరిశోధితం]

అబూ జు'హైఫహ్ (ర) కథనం: నేను ప్రవక్త (స) ను ముసలితనంలో ఎర్రగా బుర్రగా చూసాను. వెంట్రుకల్లో కొన్ని తెల్లగా ఉన్నాయి. 'హసన్ బిన్ 'అలీ ఇంచుమించు ప్రవక్త (స)లా ఉండేవారు. ప్రవక్త (స) మాకు 13 ఒంటెలు ఇవ్వ మని ఆదేశించారు. మేము

ఆ ఒంటెలను తీసుకోవటానికి వెళ్ళాము. ఇంతలో ప్రవక్త (స) మరణించారనే వార్త వచ్చింది. వాళ్ళు మాకు ఏమీ ఇవ్వలేదు. అబూ బకర్ (ర) ఖలీఫా అయిన తరువాత ప్రవక్త (స) ఎవరికైనా ఏదైనా ఇస్తానని వాగ్దానం చేసి ఉంటే నేనిస్తానని ప్రకటించారు. నేను వెళ్ళాను. అబూ బకర్ (ర) ప్రవక్త (స) వాగ్దానం ప్రకారం ఒంటెలను ఇవ్వమని ఆదేశించారు. (తిర్మిజి')

٤٨٨٠ - [ ٣ ] ( ضعيف ) (١٣٦٧/٣)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ أَبِي الْحَسْمَاءِ قَالَ: بَايَعْتُ النَّبِيَّ صلى الله عليه وسلم قَبْلَ أَنْ يُّبْعَثَ وَبَقِيَتْ لَهُ بَقِيَّةٌ فَوَعَدْتُهُ أَنْ آتِيَهُ بِهَا فِيْ مَكَانِهِ فَنَسِيْتُ فَذَكَرْتُ بَعْدَ ثَلَاثٍ فَإِذَا هُوَ فِيْ مَكَانِهِ فَقَالَ: "لَقَدْ شَقَقْتَ عَلَيَّ أَنَا هٰهُنَا مُنْذُ ثَلَاثٍ أَنْتَظِرُكَ". رَوَاهُ أَبُوْ دَاوُدَ.

4880. (3) [3/1367-బలహీనం]

'అబ్దుల్లాహ్ బిన్ అబిల్ 'హస్మా' కథనం: దైవ దౌత్యానికి ముందు ప్రవక్త (స) వద్దనుండి ఒక వస్తువు కొన్నాను. అందులో కొంత బాకీ పడ్డాను. నేను ప్రవక్త (స) తో తమరు ఫలానా చోట ఉండండి, ఇప్పుడే వెళ్ళి తెచ్చి ఇస్తాను అని చెప్పి వెళ్ళి నేను మరచిపోయాను. మూడు రోజుల తర్వాత గుర్తుకు వచ్చింది. ఆ ప్రదేశానికి వెళ్ళిచూస్తే ప్రవక్త (స) అక్కడే ఉన్నారు. నన్ను చూసి, ''నేను మూడు రోజుల నుండి నీ గురించి ఎదురుచూస్తున్నాను,'' అని మాత్రమే అన్నారు. (అబూ దావూద్)

ఈ 'హదీసు' ద్వారా ప్రవక్త (స) వద్ద వాగ్దానానికి ఎంత ప్రాముఖ్యత ఉండేదో తెలుస్తుంది. అదేవిధంగా తన అనుచర సమాజానికి కూడా శిక్షణ ఇచ్చారు. అందువల్ల ముస్లిములు వాగ్దానాన్ని నెరవేర్చాలి. వాగ్దానం నెరవేర్చడం అనే ఈ గుణం ప్రవక్తలందరిలో ఉండేది.

٤٨٨١ - [ ٤ ] ( ضعيف ) (١٣٦٨/٣)

وعَنْ زيد بن أرقم عَنْ النبي صلى الله عليه وسلم قَالَ: "إذا وعد الرجل أخاه ومن نيته أن يفي له فلم يف ولم يجئ للميعاد فلا إثم عليه". رَوَاهُ أَبُوْ دَاوُدَ والترمذي.

4881. (4) [3/1368-బలహీనం]

'జైద్ బిన్ అర్ఖమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ఒకవేళ ఎవరైనా వాగ్దానం నెరవేర్చే ఉద్దేశంతో వాగ్దానం చేసి, అనివార్య కారణాల వల్ల వాగ్దానం నెరవేర్చకపోతే అతనిపై ఎటువంటి పాపమూ లేదు.'' (అబూ దావూద్, తిర్మిజి')

٤٨٨٢ - [ ٥ ] ( لم تتم دراسته ) (١٣٦٨/٣)

وَعَنْ عَبْدِ اللهِ بْنِ عَامِرٍ قَالَ: دَعَتْنِيْ أُمِّيْ يَوْمًا وَرَسُوْلُ اللهِ صلى الله عليه وسلم قَاعِدٌ فِيْ بَيْتِنَا فَقَالَتْ هَا تَعَالَ أُعْطِيْكَ. فَقَالَ لَهَا رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "مَا أَرَدْتِ أَنْ تُعْطِيْهِ؟" قَالَتْ: أَرَدْتُ أَنْ أُعْطِيَهُ تَمْرًا. فَقَالَ رَسُوْلُ اللهِ صلى الله عليه وسلم: "أَمَا أَنَّكِ لَوْ لَمْ تُعْطِيْهِ شَيْئًا كُتِبَتْ عَلَيْكِ كَذِبَةٌ". رَوَاهُ أَبُوْدَاوُدَ وَالْبَيْهَقِيُّ فِيْ "شُعَبِ الْإِيْمَانِ"

4882. (5) [3/1368-అపరిశోధితం]

'అబ్దుల్లాహ్ బిన్ జాబిర్ (ర) కథనం: ఒకసారి నా అమ్మ గారు నన్ను, ''ఇలా రా నీకు ఒక వస్తువు ఇస్తాను'' అని అన్నారు. అది విన్న ప్రవక్త (స) నా అమ్మ గారితో, 'నువ్వు ఏమి ఇవ్వాలనుకున్నావు?' అని అడిగారు. దానికి నా అమ్మగారు, 'ఖర్జూరం ఇవ్వాలనుకున్నాను,' అని అన్నారు. అప్పుడు ప్రవక్త (స), 'ఒకవేళ నీవు ఉత్తినే అలా అని ఉంటే, నీ కర్మల పత్రంలో (అసత్యం) ఒక పాపం వ్రాయబడేది,' అని అన్నారు. అప్పుడు నేను బాలుడను, 'పిల్లల్ని అలాగే చెప్పి పిలవబడుతుందని అన్నారు 'అబ్దుల్లాహ్. (అబూ దావూద్, బైహఖీ-షు'అబిల్ ఈమాన్)

అంటే మోసగించటానికి వాగ్దానం చేయటం అసత్యం అవుతుంది.

## మూడవ విభాగం اَلْفَصْلُ الثَّالِثُ

٤٨٨٣ - [ ٦ ] ( لم تتم دراسته ) (١٣٦٨/٣)

عَنْ زَيْدِ بْنِ أَرْقَمَ أَنَّ رَسُوْلَ اللهِ صلى الله عليه وسلم قَالَ: "مَنْ وَعَدَ رَجُلًا فَلَمْ يَأْتِ أَحَدُهُمَا إِلى وَقْتِ الصَّلَاةِ وَذَهَبَ الَّذِيْ جَاءَ لِيُصَلِّيَ فَلَا إِثْمَ عَلَيْهِ". رَوَاهُ رَزِيْنٌ.

4883. (6) [3/1368-అపరిశోధితం]

'జైద్ బిన్ అర్ఖమ్ (ర) కథనం: ప్రవక్త (స) ప్రవచనం, ''ఒక వ్యక్తి మరో వ్యక్తితో ఫలానా సమయంలో వస్తానని వాగ్దానం చేసి, వచ్చాడు. రెండవ వ్యక్తి ఆ సమయంలో నమా'జు చదవడానికి వెళ్ళిపోయాడు. అటువంటప్పుడు వాగ్దానం ప్రకారం సమయానికి చేరలేకపోతే ఏ పాపమూ చుట్టుకోదు. ఎందుకంటే ముందు అల్లాహ్(త) హక్కును నెరవేర్చాలి. (ర'జీన్)

=====